# వేకలాచాలో - హరిప్రియ

ఈ ఎండలకు అంతం అంటూ ఉంటుందా?

ఎండిపోయి పగుళ్లు చూపుతున్న ఈ నేల మీద నాలుగు చినుకులు రాలుతాయా?

ఆకులు కదలవు - నిశ్శబ్దం గుబులు పుట్టిస్తుంది. నీడల్లో ఉక్కపోతకు తట్టుకోలేని నిట్టూర్పులు - తడి లేని గుసగుసలు.

ఎప్పుడో ఒకసారి చిన్న అలలాగా గాలి తగులుతుంది. వెచ్చగా...చెంపలకు తగిలి మంటలు పుట్టిస్తుంది. కానిచల్లబరచదు.
దూరం దూరంగా...ఉండుండి నోరెండిన కుక్కల అరుపులు. లారీల చప్పుళ్లు - తిరుగుతున్న మిషన్ చక్రాలు.

అంతా కరకరలూ -గరగరలూ ప్రాణాలు తోడేసినట్లు.

గౌతమి లేచింది. తలుపు తీసి వాకిట్లోకి వచ్చింది. ఎక్కడా మనుష్య సంచారం లేదు.

పదకొండు కావస్తున్నది. కాస్తయినా చల్లబడదు. లైట్లు జీవం లేనట్లు వెలుగుతున్నాయి.

గాజుపారిన కళ్ల మీద రెప్పలు బరువుగా మందుతున్నాయిగాని నిద్రరాదు.

ఎంతసేపు?

ఎంతసేపని గతాన్ని చదువుతూ కదలని రాత్రిని కదిలించటం?


గతానికి ప్రాణం లేదు...భవిష్యత్తు కనిపించదు.

వర్తమానంలో ఆశలు లేవు.

హాయిగా ఉన్న రోజులు వేళ్ల మీద లెక్కపెట్టితే...

వేళ్లే మిగులుతాయేమో.

చేదుగా నవ్వుకొంది గౌతమి.




దూరంగా, పాట వేడి గాలిలోంచి దూసుకొనివస్తోంది.

"నీలి మేఘాలలో గాలి కెరటాలలో... నీవు పాడే పాటా"

వేపపువ్వు వాసనలాగా, కొండరాళ్ల మీద వాన పడుతున్నట్లు "వినిపించేనీవేళా" బూట్ల కిరకిరలు.

తూలుకుంటూ...రాళ్లు తన్నుకుంటూ...కానుగుచెట్ల నీడల్లో... పెదవుల చివర గొణుక్కుంటూ...

"ఏ పూర్వపుణ్యమో నీ పొందుగా మారి..."

మత్తుగా బండగా తలుపు తోసుకొని లోపలికి వచ్చాడు సోమూ. బూట్లు అలా పక్కలకు విసిరేసి మంచం మీద అడ్డంగా పడ్డాడు.

అలా మురికిగా చెమటకు తడిసి పక్క మీద దొర్లుతుంటే కంపరంగా ఉంది గౌతమికి.

చల్లనిగాలి..హాయిగా స్నానం చేసి... మెత్తని బట్టలతో, ఆరు బయట చాపవేసుకొని... నిట్టూర్చింది.

పొడుగు చాలని మంచం అటూ ఇటూ కదులుతోంది. ఎండిన పెదవుల్లోంచి పాట ముద్ద ముద్దగా వినబడుతూనే వున్నది.

వేసంకాలపు రాత్రి... ఆవిర్లుజిమ్ముతోంది.

"సోమూ... సోమేశ్వర్... లే"

"నీ చెలిమిలో ఉన్న నెత్తావి మాధురులే..."

"అబ్బ... లేవరా గోల. అర్ధరాత్రి అవుతోంది. లేచి స్నానం చెయ్యి."

ఎర్రబడిన కళ్ళతో "స్నానం...హు...స్నానం" అంటూ వికారంగా నవ్వి పక్కకు తిరిగాడు.

"లేవరా సోమూ. ఆ బకెటులో నీళ్లున్నాయి. లే బాబూ."

సోమూ...పక్కకు తిరిగి పాంటు జేబులో నుంచి పచ్చని అట్టముక్కతీసి,
" ఇదిగో అమ్మా నన్ను పడుకోనియ్యి. నహానై ఖానై జానై..."
గుప్పెట్లోని టికెట్టుని చూసి గౌతమికి కన్నీళ్లు తిరిగాయి. పొద్దున్న ఏదో విసుగులో అందికాని నిజంగా తెస్తాడనుకోలేదు.

ఒకసారి సోమూకేసి చూసింది. ఆ పొడుగాటి ఎర్రటి శరీరం కమిలిపోయింది. మొహమంతా చెమటపట్టింది. ఆ చెమటను డబ్బుగా మారిస్తే ఇదిగో... ఈ టిక్కెట్టు... ఇవాళ... ఉదయం... గుర్తొచ్చింది అంతా.

* * * *

ఆ రోజు ఉదయం లేచినప్పటి నుంచీ నీరసమూ. విసుగూ.
ఎన్నాళ్లని ఈ బరువుమొయ్యటం.

భాష తెలియని చోటు. మనసు పంచుకోని మనుషులు. పై పూతకు నోచుకోని ఇటిక గోడలు అస్తవ్యస్తంగా పరుచుకుపోయిన సామానూ.

ఈ వేడికీ, ఎండకీ తోడుగా ఈ రాక్షసి బొగ్గుపొయ్యిలూ - ఉప్పుడు బియ్యం అన్నం. చపాతీలూ.

"మేరెసప్ నోంకిరాణి ఫిర్ ఆయెగా..."
రాళ్లు అడ్డంపెట్టిన బాత్‌రూంలోనుండి సోమూ పాట.

అర్థం లేని ఆ పాటలూ, రాగాలూ వింటూ ఉంటే లాగి చెంప పగలకొట్టాలనిపిస్తూ ఉంటుంది గౌతమికి.

విసుగ్గా గోడకేసి తిరిగింది.

పిల్లవాడికి పాలిస్తున్న ఆదివాసి స్త్రీ బొమ్మ. పక్కన వినాయకుడి ఫోటో, కాస్త కిందుగా సోమూ బూటు పట్టుకున్న ఫోటో. కొంచెం పైగా ఎవరిదో సినిమా తార కాలెండరు.

అంతా అస్తవ్యస్తమే.

తనకు తీరికా, ఓపికా రెండూ లేవు.

వాడికా ఆలోచనే రాదు.

"మేరెసప్‌నోంకి రాణి..."

"సోమూ...సోమేశ్వర్"

తువాల తాడు మీద పడేస్తూ కళ్లెగరేశాడు.

"నేను... అన్నయ్య దగ్గరకు వెళ్తానురా."

"ఇప్పుడా? ఈ ఎండల్లో?"

"అవును. నువ్వూరా. పది రోజులు సెలవుపెట్టు. పది రోజులుండి వద్దాం. ఈ ఎండలు తట్టుకోవడం నావల్ల కాదు."

"కాని ఇప్పుడు రైళ్లలో వెళ్లటం మరీ కష్టం గదమ్మా... ప్రతిఏడూ ఉండే ఎండ లేగా! నాకిప్పుడు చావటానికి కూడా తీరికలేదు. నెలాఖరులో ఇన్‌స్పెక్షన్ ఉంది.... ...సింగూ, రంగా ఇద్దరూ అప్పుడే సెలవు మీద ఉన్నారు..."

డ్రస్ వేసుకుంటున్న సోమూని చూస్తే ముచ్చటగా ఉంటుంది గౌతమికి. ఏదేనా రాత్రిళ్లు దుమ్ముకొట్టుకొని తూలుకుంటూ వచ్చేది! వేసుకొన్నవి కాకీ బట్టలే అయినా, పాత బూటే అయినా వాడు అలా టక్ చేసుకొని బెల్టు పెట్టుకోని వర్కు షాపుకి వెళుతుంటే దర్జాగా, నిండుగా అనిపిస్తుంది.

ఎప్పుడూ పెదవుల చివర ఏదో పాట గొణుగుతూనే ఉంటాడు.

"ఏమంటావు సోమూ?"

"అలాగే చూస్తానన్నానుగా. వారం రోజులకిగాని డబ్బు చేతికి అందదు. కొన్నాళ్ళు ఆగకూడదూ..."

"డబ్బు చేతికి వస్తే మాత్రం మిగులుతుందా వస్తుందా?"
అనబోయిన మాటను పెదవులు ఆపేశాయి.

ఎడంచేతిలో పళ్లెం పట్టుకుని కుడిచేత్తో చపాతి నములుతున్నాడు.
శుచీ శుభ్రమూ, నెమ్మదీ పద్ధతీ ఈ మాటలకు అర్థమే లేదిక్కడ. అంతాతొందరే.. అంతా పరుగులే.

"సోమేశ్వర్..."

"ఊఁ.."

"నువ్వు... ఇంక పెళ్లి చేసుకోవాలిరా."
కొరబోయేటట్లు నవ్వాడు... ఇటుక గోడల్లో నవ్వు వికృతంగా మోగింది.

"నాకెందుకు శిక్షా? ఇది ఏమి పరీక్షా..."
సమయం సందర్భం లేని వాడి ధోరణి గౌతమికి ఒళ్లు మండిస్తున్నది.

"అమ్మా రాత్రి నిద్రపట్టలేదు గదూ. చాలా వేడిగా ఉంది. ఈ నెల పోతేగాని కాస్త చల్లబడదు. పోనీ... సాయంకాలం నువ్వూ, సోనా ఆంటీ వెళ్లి బి.పి. చూపించుకోని రాగూడదూ..."


"ఏమిట్రా నీ వాగుడు? నేననేదేమిటి? నీ వాగుడేమిటి?"

"పోనీలేమ్మా...ఓపిక లేకపోతే ఈ పూట వంట వెయ్యొద్దులే. అక్కడే కాంటీనులో ఏదో తింటాను."

విసురుగా బియ్యం చేట ముందుకి లాక్కుంది.

"లేకపోతే ఏంటమ్మా... పెళ్లాన్ని ఇంట్లో పెట్టి నువ్వూ నేనూ బయట నించుందామా ఈ హవేలీలో. ఇప్పుడు జీతం ఇరవై రోజులకే సరిపోతున్నది. ఇంకా..."

"నువ్వు రోజూ రాత్రిళ్లు ఆ డోసు వేసుకురావటం మానేస్తే..." అనబోయి



# STUDY AT HOME IN SPARE TIME

**To Pass PUC/B.A./B.Com./M.A./M.Com.**

## From Recognised Universities

**KARNATAK 2nd PUC:** Direct after SSLC without 1st PUC. Can join any degree college on passing. Minimum age 21 years on 31-3-89. Only 6 papers. Easy to pass.

**KARNATAK B.A./B.Com.:** 3 year course after PUC. Can offer Additional English instead of regional language.

**MADRAS/MYSORE B.A./B.Com.:** No educational qualification required if above 21 years. Exam. Centres all over the country.

**KARNATAK M.A.:** English, Kannada, Economics, History, Pol.Science, Sociology: B.A./B.Com./B.Sc. passed eligible without subject/marks restriction. Paper-wise exemption.

**KARNATAK M.Com.:** B.Com. passed eligible.

**VENKATESHWARA M.A.:** English, Economics, History, Pol. Science, Sociology and Public Admi nistration: Any graduate in Arts, Commerce, Scie nce, Law, Engg., Medicine etc. eligible. Good re sults.

**VENKATESHWARA M.Com.:** B.Com./M.A./M.Sc. passed eligible.

**MYSORE M.A.:** No educational qualification requ ired if above 25 years. Exam. centres all over the country.

* **Elaborate lessons**
* **27 years experience**
* **University Guidance**
* **Over 5000 students**

***For 100-page prospectus remit Rs. 5/- by M.O./D.D. to:***

## MANGALORE CORRESPONDENCE COLLEGE

* **9, Kumaracot Layout, Madhavnagar, BANGALORE-560 001.**
* **3-6-690/1, Himayat Nagar, 9th Cross Corner, HYDERABAD-500 029**
* **514, Balaji Colony, TIRUPATI-517 501.**


మానేసింది.

యాంత్రికమైన బ్రతుకులు. శరీరానికి మించిన శ్రమ. నైట్ డ్యూటీ... ఈ వాతావరణంలో అది తప్పదు. ఇక్కడ అందరికీ అది మామూలే.

"ఓహ నాపెళ్లంట... అహనా పెళ్లంట... అమ్మా ఈ పాట ఏ సినిమాలోదీ? చాలా రోజులైందమ్మా తెలుగు సినిమా చూసి... సావిత్రా భానుమతా పాడింది. అమ్మా... నువ్వు మా అమ్మవు కాదా అమ్మా... ఆ పెళ్లిమాట తీరిగ్గా చూద్దాం కాని సాయంకాలం మసాలా వేసి బటానీ కూర చెయ్యి.ఆ సందీప్‌గాడు వస్తున్నాడు."

"మరే... ఆ సందీప్‌కీ దిలీప్‌కీ కూరలూ పచ్చళ్లూ చెయ్యటానికే నేనిక్కడుంది. నువ్వేమన్నా తగలడు. నన్ను మాత్రం అన్నయ్య దగ్గరకు పంపించు."

సోమూ బాణం లాగా చూశాడు. ఎండ కరకరా పొడుచుకు వస్తోంది.

* * * *

పొగలు కక్కుతూ ఆవిరి విడుస్తూ వచ్చి ఆగింది రైలు.

చాయ్...చాయ్ గరమ్ ఛా...

కేలా కేలా...

కూల్ డ్రింక్స్, పాన్, సిగరెట్...

ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హిందూ...

పగిలిన టీ కప్పుల గలగలలు. పిల్లల ఏడుపులు. అమ్ముకునేవాళ్ల రణగొణ ధ్వనులు.

గౌతమి కిటికీ దగ్గర కూర్చున్నది.

ప్లాట్‌ఫారం మీద సోమూ... సందీప్.

పనిచేసి వాడిన ముఖాలు మరకలు నిండిన బట్టలు - రేగిన తలలు.

ఇంక రేపటి నుంచీ వాడే లేచి చాయ్ పెట్టుకోవాలి. ఎప్పుడు వస్తుందో తెలియని కుళాయిలో నుంచి నీళ్లు పట్టుకోవాలి - ఆ సోనా దీదీకి మన కూరలు చెయ్యడం రాదు. ఏం తింటాడో ఏమో...

అబ్బ... ఈ మనసుకి పట్టిన వాసనలు వదలవు. ఎంత గట్టిగా మూయాలన్నా తలుపులు తెరుచుకొంటూనే ఉంటాయి. హిందీ తెలుగు కలిపి ఘూనీ చేస్తున్నాడు సందీప్. "ఆప్ జల్దీ రా మాజీ... ఆప్ రాకుంటే ఖానానై, సోనాభీనై!"

"ఎవరికి?" సమోసాల పొట్లం అందిస్తూ అన్నాడు సోమూ. "ఖానానై. ఆంధ్రా చెట్నీనై మసాలా సబ్జీనై... సబ్‌కుఛ్‌నై. అమ్మా నువ్విలా కిటికీ దగ్గర కూర్చుంటే దుర్గా ఫోటో అదేదో పిక్చరులో..."

"ఆపరా...నీ గోల.కాస్త తిండీ తిప్పలూ చూసుకుంటూ ఉండు."

కళ్లల్లో నిర్లక్ష్యం. పెదవుల మీద నవ్వు... సోమూని చూస్తుంటే కడుపులో ఏదో కలిచేసినట్లుగా ఉంటుంది. ఏదో కసితో బతుకుతున్నట్టు అనిపిస్తుంది. ఒక్కసారి ఉలిక్కిపడ్డట్లు పిచ్చిగా అరిచింది ఇంజన్. రైలు కదిలింది. ఆ కుదుపుకు తూలి సర్దుకున్న గౌతమికి పొగ తప్ప ఇంకేమీ కనిపించలేదు.

సందీప్ సోమూ రుమాలలు ఊపుతున్నారు.

దీపాలు సందడీ— సందీప్ సోమూ అంతా వెనక బడిపోయారు.

కొత్త ప్రపంచంలోకి ప్రయాణం సాగుతోంది.

సాయంకాలాన్ని రాత్రి మింగేస్తున్నది.

సంజ రంగులతో ఆకాశం క్షణానికోసారి మారుతోంది.

ఎన్ని రంగులు? ఎన్ని అనుభవాలు కలిస్తే జీవితం?

కొద్దిసేపట్లో ఏ రంగూ మిగలదు. అంతా చీకటి ముద్ద.

అయినా ఎలాగో చోటు చేసుకొని సన్నగా గీతలాగా జ్ఞాపకాలు మనస్సులోకి చొచ్చుకోకుండా ఊరుకోవు. ఎన్ని చేదు గుర్తులు. ఎప్పటికప్పుడే యాత్ర చెయ్యలేనని పించడం.

మళ్లీ ఇంకో మజిలీ...

ఏక్‌లా...ఏక్ లావలో...ఏక్.

సోమూ ఇప్పటికి ఇల్లు చేరుకుంటాడో? కానుగు చెట్ల నీడల్లో...పాట గొణుక్కుంటూ తూలుతూ... రాళ్ళు తన్నుకుంటూ...

విసుగ్గా వుంది గౌతమికి. ఏదీ మరిచిపోనీయదు పాడు మనస్సు.

ఎన్నాళ్ళు... ఇంకా ఎన్నాళ్ళు వీడితో వేగుతాను? ఏదో ఇంక పెద్దవాడి దగ్గరే ఉంటాను.

నాలుగేళ్ళయింది చంద్రాన్ని, సూర్యాన్ని చూసి - బాబాయితో పాటు తన పక్కన పడుకోవాలని పేచీ పెట్టేది చంద్రా. ఇంక ఆ పిల్లలతో బాటే ఉంటాను. హాయిగా మన ఊరూ, మనగాలీ, మన నేలా...

వెలుగులోనుంచి చీకటిలోకీ, చీకటి నుంచి వెలుగులోకి ప్రయాణం చేస్తూనే ఉంది రైలు. టక్ టకాటక్...టక్ టకాటక్.

ఏక్ లావలో..ఏక్...ఏక్‌లావలో...

* * * *

"అరె...అమ్మ వచ్చిందే... రైలు ఇవాళ టైముకి వచ్చిందన్నమాట - ఇంకా నాగరాజును పంపించాలనుకుంటున్నాను. తెలిసిన ఊరేగా రావడం ఏమంత కష్టంగాని! ఇంత ఎండల్లో రాకపోతే ఏం మునిగిపోయిందమ్మా. వడకొట్టి ఎక్కడన్నా పడిపోతే మేమంతా హాస్పిటల్స్ చుట్టూ తిరగలేక చావాలి!"

రాముా మాటలకు మనసు కలుక్కుమన్నా కూడదీసుకుంది.

"ఇంతకీ సోమూ ఏమంటున్నాడో! ఆ కూపంలోనే ఉన్నాడా? ఇల్లు మారాడో ప్రమోషన్లు అవీ వచ్చే సూచనలు ఏమన్నా ఉన్నాయా లేకపోతే గానుగెద్దులాగా..."

"సరేలెద్దురూ... వచ్చీరాగానే...మీగోల. పెద్ద పెద్ద చదువుకున్న వాళ్లకే ఈ రోజుల్లో దిక్కు లేదు. నాగరాజూ సామాను లోపల పెట్టు. మీరు లోపలికి రండి-" కోడలి మాటలు. చంద్రం బాగా పొడుగైంది - దగ్గరకు తీసుకోబోతే, "పో బామ్మా... నేనింకా పసిపిల్లనా ఏమిటి!" అని తుర్రుమన్నది.

సూర్యం కుర్చీ వెనక నిలుచుని "ఎవరీ బూడీ" అన్నట్టు చూస్తున్నాడు.

కుళాయి కింద హాయిగా స్నానం చేసింది. అబ్బ ఎన్నాళ్ళైంది ఇలా చన్నీళ్ళు నెత్తిమీద పోసికొని!

దేవుడికి దీపం పెట్టివచ్చింది.

అందరూ భోజనాలకు కూర్చున్నారు. ఏవేవో మాట్లాడుకుంటున్నారు. కొడుకు ఏదో ఆఫీసు సంగతులూ, ప్రమోషన్ విషయంలో తనకు జరిగిన అన్యాయం, పైవాళ్ల అహంకారం, కింది వాళ్ల పొగరూ ఏవేవో చెప్తున్నారు. కోడలు పెరిగిపోతున్న ధరలూ, పనివాళ్ళు పెడుతున్న ఇబ్బందులూ ఏకరవు పెడుతోంది. చంద్రం, సూర్యం క్రికెటూ సినిమా సంగతులు చెప్పుకుంటూ దెబ్బలాడుకుంటూ తింటున్నారు.

గౌతమి చూస్తూ కూర్చున్నది.

"ఏం బామ్మా...నువ్వేం తినడం లేదే? బాగా ఎండ కొట్టిందేమో. బాబాయిని కూడా రమ్మనక పోయావా? చాలా రోజులైంది బాబాయిని చూసి. నాన్న నాకు సైకిలు కొన్నారు. అప్పుడు నువ్వు అన్నావుగా అమ్మాయిలు సైకిలు తొక్కుతుంటే బాగుంటుందని. సాయింకాలం తొక్కి చూపిస్తాను. కిందటిసారి నువు నేర్పావు చూడు ఆ పాట నేను ప్రేయర్‌లో పాడాను. అందరూ ఎంత మెచ్చుకున్నారో" అంటోంది చంద్రం.

"ఒరే సూర్యం... ఏమిటిరా అలా పిచ్చిక పిల్లలాగా చూస్తున్నావు- బామ్మరా! చిన్నప్పుడు నువ్వు అన్నం తినటానికి భలే పేచీ పెట్టేవాడివి. అపుడు బామ్మ గోరుముద్దలు తినిపించేది. కిందటిసారి మీరు వచ్చినపుడు చిన్నవాడు గదండీ. ఇంకా కొత్తగా ఉంది. వీడు క్రికెట్ బ్రహ్మాండంగా ఆడతాడండీ. ఎన్ని ప్రైజులు కొట్టేశాడో! ఒరే నీ బూటు చూపించరా బామ్మకు...మీ అబ్బాయి ఫ్రిజ్ కొన్నారు చూశారా? పెరుగు చల్లగా ఉంది. ఇంకొంచెం వేసుకోండి. అసలే వేడి చేసి వుంటుంది." అంటోంది కోడలు.

"అమ్మా...నీ వంట్లో కులాసాగా ఉందా... మందులు ఏమన్నా వేసుకుంటున్నావా? కిందటిసారి కంటె మరీ నీరసంగా కనిపిస్తున్నావ్... అమ్మా రేపు పులిహోర చెయ్యమ్మా వసంతకు ఎన్నిసార్లు చేసినా ఆ రుచి రావడం లేదు -పక్కన విశ్వేశ్వరాలయంలో సాయంకాలం గీతోపన్యాసాలు జరుగుతున్నాయిట. ఓపిక ఉంటే సూర్యాన్ని తీసుకొని వెళ్లు. వసంతా అమ్మకు ఆ ఫాను కింద మంచం వేయించు. సూర్యం బామ్మతో కబుర్లు చెప్పు. వస్తానమ్మా. సాయంకాలం తొందరగా వస్తాలే! అన్నట్లు వాసుతో చెప్పాలి నువ్వు వచ్చినట్లు..."అంటున్నాడు కొడుకు.

## ఇల్లు ఖాళీ చేసినప్పుడు...

ఉనికి తాలుకు
ఆనవాళ్ళన్నీ చెరిగిపోతాయి
పెట్టే బేడా సర్దెయ్యగానే
ఒక్క టొండు బాధగా వొంగిన మేకులు మినహా
పెద్ద మార్పేమీ వుండదు.
అద్దం లేని గోడ
తల చూసిందని చెప్పదు
సబ్బులేని స్నానాల గది కిటికీ
పరిమళాన్ని పావురంలా ఎగరేయదు
ఫ్లాస్కు లేని వొంటింటి గూడు
కప్పెడు కాఫీ యివ్వదు
ఇక్కడే వున్నా
ఎటో నడిచిపోతున్నట్టనిపించే చిత్ర భ్రాంతి
పరదేశీతనం నన్నొదలవు
పట్టా మార్చిన పడక్కుర్చీలా
నే వున్న యిల్లు
కొత్త శరీరం కోసం ఎదురు చూస్తుంది
భయానికీ ఓటమికీ ఎడారి తనానికీ
మీసాలు దిద్ది హుందాగా కనిపించేందుకు
కరడు కట్టిన స్వార్థానికీ, పురి విప్పిన అసూయకీ
తెల్లటి లాల్చీ తొడిగి జెంటిల్మాన్ వేషం కట్టేందుకు
ఇల్లు అనబడే రిహార్సల్ గ్రీన్ రూం లేకపోగా
దాచటానికేమీ లేదని
దాచేందుకేమీ లేని
బహిరంగ జీవితమిప్పుడు
నగ్న సదృశమై వొణకగా
నొప్పి తెలీని క్లోరాఫారమ్ వాసన వేస్తున్న
కాంక్రీటు చర్మాన్నొదిలి
ఫోర్సెప్స్‌తో పట్టుకున్న గుండెకాయలా
రోడ్డెక్కి-

—కొండేపూడి నిర్మల

ఏదో గట్టుమని శబ్దం అయింది. గౌతమి కళ్లు తెరిచింది. కొడుకూ పిల్లలూ ఎప్పుడో లేచి వెళ్ళిపోయారు. కోడలు గిన్నెలు సర్దుతోంది. భారంగా నవ్వుకుంది గౌతమి. బతుకంతా కలలే - ఈ కలలకు మాత్రం కరువు లేదు.

* * * *

సాయంకాలం పొద్దు వాలుతోంది.

చెట్లకు నీళ్లు పెట్టినట్టున్నారు. అంతా చల్లగా హాయిగా ఉంది.

సందులో మంచం వేసుకొని భారతంలో పద్యాలు చదువుకుంటోంది గౌతమి.

చాలా రోజులైంది తెలుగు పద్యాలు చదువుకొని. తెలుగు నేల మీదకు వస్తేగాని తెలుగు పద్యాలు జ్ఞాపకం రావుగాబోలు.

మల్లెపందిరి దగ్గర మాటలూ, నవ్వులూ వినిపిస్తున్నాయి.


చంద్రం, దాని స్నేహితులూ గాబోలు మాట్లాడుకుంటున్నారు.

అలా ఎదిగిన ఆడపిల్లలు మాట్లాడుకుంటూ సెలయేరులా గలగలా నవ్వుకుంటూ ఉంటే ఎంత ముచ్చట గౌతమికి.

చిన్నప్పుడు జానకీ, చారుమతీ, వెంకటలక్ష్మి తనూ ఇలాగే గంటలకు గంటలు మాట్లాడుకొనేవారు. కృష్ణశాస్త్రి పాటలూ, విశ్వనాథవారి పద్యాలు, వివేకానంద సూక్తులూ చిన్నచిన్న తెల్ల కాగితాల్లో అందంగా వ్రాసుకొనేవారు. అచ్చులో చూడటం కంటే అలా వ్రాసుకోవటం ఎంతో బాగుండేది. జానకికి శ్రీశ్రీ అంటే చాలా ఇష్టం. మరో ప్రపంచం మరో ప్రపంచం కదిలిందీ..దాని గొంతులో ఏదో పదునుండేది.

తనకూ, చారుమతికీ పద్యాలంటే ఇష్టం.

జానకికి అవి ఏవీ నచ్చేవి కావు. "అబ్బా అదేం చాదస్తమే. మగవాడు కనిపించగానే ఎక్కడివాడో అంటూ వెంటబడటం. ఐ డోంట్ లైకిట్. కదిలేదీ కదిలించేదీ కావాలోయ్ అన్నారు శ్రీశ్రీ..."



ఇటీవల విజయవాడలో 'తమస్ చరిత్రమకు దర్పణమా' అనే అంశంపై జరిగిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి గెల్చుకున్న శ్రీ యాంద్ర రాజశేఖర్‌కు షీల్డు అందిస్తున్న శ్రీ నల్లమల గిరిప్రసాద్

"మరి ఇది కదిలించిందిగా!"

"కదిలించబట్టేగా నువ్వు బాగుండలేదంటున్నావు!"

ఎక్కడో నలభై ఏళ్ళనాటి జ్ఞాపకాలను కొత్త గొంతు మూసివేసింది.

"అప్పుడు నేనేం చేశానో తెలుసా చంద్రా. మా ఆడబడుచు పెళ్ళి. ఇల్లంతా చుట్టాలు. వాళ్ల మాటలు పరమబోర్. మా గదిలో మా మంచం మీద చిన్నపిల్లాడిని ఎవరినో పడుకోబెట్టారు. మా వారు ఇంకో పక్కగా పడుకున్నారు. ఆ పిల్లవాడిని లాగి గది అవతల పడుకోబెట్టి తలుపు బిగించుకున్నాను. అందరి బట్టలూ, సామానూ అదే గదిలో ఉన్నాయి. ఇంక చూసుకో వాళ్ల గోల....."

చంద్రా దాని ఫ్రెండ్స్ అదే అభ్యుదయం అన్నట్లు నవ్వుతున్నారు.

"మీ వారేమీ అనలేదూ అప్పుడు?"

"మా వారా? అంటే నేనూరుకుంటానా? ఎవరో తలుపు కొడితే లేచి బయటకు వెళ్లిపోయారు. మరీ మంచిదని హాయిగా పడుకున్నాను"

"విమల పెళ్లవగానే మారిపోయిందే. "పెద్ద పేరక్క అయింది"అంటోంది" ఇంకో అమ్మాయి.

"చాలా ఇంటరెస్టింగ్‌గా ఉందే నీ సంగతి. ఇంకా చెప్పు-"ఈ మాటలు అంటున్నది చంద్రం-గౌతమి ఉలిక్కిపడింది.

"కన్నవాళ్లకు అందరూ ఒకటే గోంగూరా అంటారు గాని నేను చస్తే ఒప్పుకోనే! మా బావ వేధించుకు తింటాడని మా అక్కకు టి.వి.కోసం రెండువేలుఇచ్చారు మా నాన్న. ఈయనకు నోట్లో నాలుకలేదు గదూ. వాళ్ల ఎంచక్కా తప్పించుకుంటున్నారు. ఏమన్నా అంటే అప్పులూ బాధలూ అంటారు. ఈయనే 'మో' వాళ్లను అడిగేది ఏమిటి? మనమే కొనుక్కుందాం'అంటారు. నేనుమాత్రం అక్కలాగా పుట్టలేదా ఏమిటి! అసలు మా ఆయనే మా బావ కంటే పెద్ద ఉద్యోగం చేస్తున్నాడు. అయినా కట్నం తక్కువే తీసుకున్నారు.'ఈసారి నాకూ రెండువేలు ఇస్తేగాని కదలను అంటున్నాను. సరే-అమితాబచన్ పిక్చర్ ఆడుతోంది లక్ష్మీటాకీస్‌లో. వెళదామా భలేగా ఉన్నాడుట అమితాబ్..."

కాస్త ఇవతలకి వచ్చింది గౌతమి. మా బామ్మ అని పరిచేయం చేస్తుందేమోనని చూసింది.

"మీరంతా మా చంద్రం స్నేహితులా అమ్మా. నేను చంద్రం బామ్మను. మా చిన్నబ్బాయి దగ్గర ఉంటున్నాను. తెలుగు మాటలు వినిపించి ప్రాణం లేచివచ్చినట్టు కనిపించి మిమ్మల్ని చూద్దామని ఇలా వచ్చాను. మీరంతా ఎంచక్కా కాలేజీలో చదువుకుంటున్నారా. నాకు మీలా చదువుకొనే అమ్మాయిలను చూస్తే ఎంతో సరదాగా ఉంటుంది"- అని తనే కలుగచేసుకొని మాట్లాడింది.

"నేను చదువుమానేసి మ్యారేజి చేసుకున్నానండీ. వీళ్లిద్దరూ మాత్రం కాలేజీలో చేరారు. మేమంతా హైస్కూల్లో క్లాసుమేట్సుము" అంది విమలఅన్న అమ్మాయి.

"బాగుందమ్మా. చిన్నతనంలోనే పెళ్లి సంసారం ముచ్చటగా వుంది. పూర్వపు రోజులయితే అవి పెట్టలేదనీ, ఇవి ఇవ్వలేదనీ అమ్మాయిలూ, అల్లుళ్లూ అలిగేవారు. ఇప్పుడు అంతా కష్టం సుఖం తెలుసుకుంటున్నారు. అమ్మ చేతి భోజనం కమ్మగా నాలుగు రోజులు తినివెళ్ళాలి.

కానీ వాళ్లను కానుకలనీ, అవనీ బాధపెట్టడం, భయ పెట్టడం ఈ కాలం అమ్మాయిలకు నచ్చవు. పెద్దదాన్ని గదూ. మీతో మాట్లాడుతుంటే నాకు మళ్లీ చిన్నతనం వచ్చినట్లుగా వుంది. చంద్రా. ఇదివరకు జుట్టులేకపోయినా పూలజడ వెయ్యమని పేచీ పెట్టేదానివి. ఇప్పుడు వేయించుకుంటావా."

"ఇంత పెద్ద దాన్నయ్యాక పూలజడ ఏమిటి బామ్మా!"

విమల "వస్తానే చంద్రం మళ్లీ ఒకసారి వస్తాలే" అని వెళ్లిపోయింది.

బరువుగా కదిలింది గౌతమి. చంద్రం చిన్నప్పటి నుంచీ క్లాసు ఫస్టుగా రావాలని తనెంతో తంటాలు పడింది. అదీ చాలా తెలివైనదే. ఎన్ని పుస్తకాలో, ఎన్ని కథలో తనే చదివి వినిపించేది. ఇప్పుడు తన ప్రమేయమే అక్కర్లేదు. పోనీ ఈ తరం ఎటువైపు వెళ్లుతోంది?

సూర్యం వరండాలో ఇంగ్లీషు పాఠం చదువుతున్నాడు. వాడు ఇంగ్లీషు టకటకా మాట్లాడాలని వాళ్లమ్మ తాపత్రయం.

"సూర్యం...ఇంగ్లాండ్ అనకూడదురా,ఇంగ్లండ్ అనాలి. ఈజ్ అని అలా పలక్కూడదు.""మాది ఇంగ్లీషు మీడియం కాన్వెంటు తెలుసా. మా టీచర్ ఇలాగే చెప్పింది" అన్నాడు వాడు తలబిరుసుగా.

నవ్వింది గౌతమి. "ఇప్పుడంటే తల నెరిసి మొహం ముడుతలు పడి ఇలా ఉన్నాను గాని ఆ రోజుల్లో నలభై ఏళ్లకిందట ఎసెసెల్సీలో ఈ జిల్లాకి ఫస్టుగా వచ్చానురా. మీరూ మీ చదువులు నాకు తెలీదూ" అనాలనుకుంది గాని అనలేదు.

"మీరు భోజనం చెయ్యండి. మీ అబ్బాయి ఆలస్యంగా వస్తారేమో."

"నువ్వో...పిల్లలో!"

"నేనూ సూర్యం తినేశాము. నాకీ మధ్య ఆలస్యంగా తింటే అరగటం లేదు. చంద్రం దాని ఇష్టం వచ్చినపుడు తింటుంది."

మాట్లాడకుండా భోజనానికి లేచింది గౌతమి.

చంద్రం అంటోంది-"చూడమ్మా, బామ్మ నేనూ మా ఫ్రెండ్స్ ఏదో మాట్లాడుకుంటుంటే మధ్యలో కల్పించుకొని ఏదో మాట్లాడుతుంది. విమలకు కోపం వచ్చి వెళ్ళిపోయింది. బామ్మను లోపలే కూర్చోమని చెప్పమ్మా."

"పోనిద్దూ...మళ్లీ మీ నాన్న వింటే అవిడమీద కేకలేస్తారు. ఆయనకసలే ఇలాంటివి నచ్చవు. నాలుగు రోజులు ఉండిపోవడానికి వస్తే నాన్నచేత కేకలేయించామని అందరూ అనుకుంటారు. రాళ్లూ కొండల్లో ఉండి వచ్చిన వాళ్లకి సిటీ మర్యాదలేం తెలుస్తాయి? అక్కడ అందరూ లొల్లాయి పదాలు పాడుకుంటూ... మాజీ మాజీ అని కూడా కూడా తిరుగుతారు. ఆ కొంపల్లో కోళ్ళుకూడా వుండవు. అలవాట్లు ఎక్కడికి పోతాయి?"

ఇంక వినదలుచుకోలేదు గౌతమి.

రాత్రి అయింది. గాలి చల్లగా ఉంది. మెత్తని పరుపూ, తెల్లని దుప్పటీ.

కానీ గౌతమి మనస్సుమాత్రం తాపంతో ఉడుకెత్తుతోంది.

చంద్రం బామ్మ ఎవరూ మీలో ఒక మనిషేగా. ఎందుకూ మీలో కలుపుకోరు? మీకు నచ్చకపోతే సరాసరి నా దగ్గరికి వచ్చి "బామ్మా అలా మాట్లాడకు. వాళ్లకు కోపం వస్తుంది" అని చెప్పవచ్చునుగా.

నేటి వ్యష్టి జీవనం ఇంకో మనిషి ఉనికినే సహించదు గాబోలు.

స్కూటర్ చప్పుడు. కాలింగ్ బెల్ మోత. ముద్దగా మత్తుగా మాటలు.

"ఏరా రామూ ఆలస్యం అయిందే. వసంత పడుకున్నట్లుంది. నేను వడ్డిస్తారా. కాళ్లూ చేతులు కడుక్కుంటావో, స్నానం చేస్తావో!

"కాళ్ళూ చేతులూ... నాకాళ్ళేవీ.. ఇవిగో బూట్లున్నాయిగా, కాళ్ళూ ఉంటాయి ఎక్కడో, అమ్మా ఆ మంచంకింద ఉన్నాయేమో చూడు-"

అర్థం అయింది గౌతమికి.

"మీరేం వడ్డించక్కర్లేదు పడుకోండి. కాసేపున్నతర్వాత ఆయనే పెట్టుకు తింటారు కావాలంటే. అన్నీ అక్కడేఉన్నాయి". అంది వసంత కసిరినట్లుగా.

తెలుసుకోలేని తెలివితక్కువది కాదు గౌతమి.

ఇదే నాగరికత.

***　　　**　　　***

"ఇదిగో వసంతా!ఈ రోజు రాత్రి మా కంపెనీ మానేజరుకి డిన్నరు మనింట్లోనే. అయిదారుగురు వస్తారేమో. ఏంకావాలో తెప్పించు."

"ఈ డిన్నర్లు ఇవ్వటమే సరిపోతోంది గాని ప్రమోషన్ రావటం కనిపించడం లేదు. ఒక్కసారికి నాలుగైదు వందలు అవుతోంది..."

"నోరు ముయ్యి.. ఏదో నీ బాబుగాడిసొమ్ము పెడుతున్నట్టు. ఎప్పుడూ ఏడుస్తూనే చేస్తావు... అందుకే--"

లోపలికి రాబోతూ గౌతమి ఆగిపోయింది.

ఇలా మాట్లాడుకోవటం సంస్కారం.

కొడుకు గొంతు మారింది."స్వీట్సు కావాలంటే నాగరాజును పంపించి తెప్పించు. మామూలు పార్టీయేలే. మా మేనేజర్ ఆర్థడాక్సు."

ఎందుకురా అలా రహస్యంగా నానుండి దాచాలనుకుంటారు. నన్నూ మీలో కలుపుకోండి. ఎందుకు నన్ను దూరదూరంగా ఉంచుతారు. మీలో ఒకరినని ఎందుకు అనుకోరు! ఏ తల్లి అయినా కొడుకును ఏమని అడుగుతుంది? తరాల అంతరం కావచ్చు. తనకేమీ ప్రత్యేకత ఇమ్మని అడగటంలేదు. ఒక మంచిమాట, మామూలు పిలుపు!అదే బ్రహ్మాండం అయిపోతోంది....

రామూ, రామేశ్వర్ ఎన్నిసార్లు నీకూ, నీ స్నేహితులకూ బొబ్బట్లు అవీ చేసి పిక్నిక్కులకు పంపించానురా! ఇవాళ నా ఫ్రెండ్స్ వస్తున్నారు, ఏం చేస్తే బాగుంటుందో చెప్పుఅమ్మా. నువ్వూ నార్తులో కొత్తస్వీట్సు ఏమన్నా నేర్చుకున్నావా? వసంతా నువ్వూ కలిసి అన్నీ చూసుకోండి అనకూడదురా?

మూలుగుతున్న మనస్సును జోకొట్టింది.

"అమ్మాయ్ వసంతా, ఆ కూర తరిగి ఇస్తాను ఇలా ఇవ్వమ్మా, నువ్వు ఇంకోపని చూసుకో"

"ఎందుకండీ! మీకు శ్రమ. ఇది ఎప్పుడూ ఉండేదే - లక్ష్మమ్మ తరిగిఇస్తుంది లెండి"

"లక్ష్మమ్మా నేను పూరీలు వత్తి ఇస్తాను, నువ్వు వేయించు!"

## ఎ కాల్ గర్ల్స్ మోనొలాగ్

వేల వేల వీర్యాల వర్షాల్ని
కళ్ళు మూసుకునైనా భరిస్తున్నదాన్ని
రంగులు చిట్లిన రతిరోతకు జ్వరిస్తున్నదాన్ని
ఆవేశమూ అసహ్యమూ రెండు చేతులుగా సాగే
ఆగంతకుల ఆలింగనాన్ని ఆహ్వానిస్తున్నదాన్ని
చుంబనపీ చీత్కారాన్నీ దోయిలించినదాన్ని
తీరని కోర్కెల తీవ్ర దాహానికి
కౌగిలిచలివేంద్రాన్ని మంజూరు చేసినదాన్ని
పావలానించీ పదివేల వరకైనా
కరకు కాసుల్ని కామంతో తూచగలదాన్ని
కాలాన్ని మౌనంగా తుంచగల దాన్ని

కాంక్షల వర్షవరిష్వంగాల నుంచి
అన్నమనే అమృతాన్ని ఆహ్వానిస్తున్నదాన్ని
వికృత మనస్తత్వాల పంకిలానికి ఆనందపరిమళం పంచుతున్న దాన్ని
నగ్నత్వాన్ని నిత్యావసరంతో నంచుతూన్నదాన్ని

చవకబారుతనాన్ని చెకుముకి చేసినదాన్ని
వికృత భీభత్సాది వివిధ రసాల్ని
రెప్పవాల్చక పీల్చిన రేగడిరేయిని
స్త్రోద వేదనల మధ్య వేడి హాయిని
నన్ను చూసి
అసహ్యంతో విరిగిన మీ కంటి చూపు
నానెట చిట్లింపు
అధమత్వానికి ఆవల
కేవల నీచత్వానికి క్షుద్ర ప్రతీక

—ఘంటసాల నిర్మల

* ఓ సాయంత్రం విజైవాడ సెంటర్లలో మెళ్ళో వేశ్యల బోర్డు కట్టి ప్రదర్శించారట!

"అమ్మో, అమ్మగారు కోప్పడతారు. పెద్దవారు మీ చేత చేయిస్తున్నా. మీరు వెళ్ళి పడుకోండి."

"చంద్రా, నేను డిన్నర్ సెట్టు కడిగి ఇస్తాను. నువ్వు తుడిచి బల్లమీద పెట్టు ఏం?"

"వద్దు బామ్మా. ఇది చాలా ఖరీదయిన సెట్టు, నాన్న కలకత్తా నుండి తెప్పించారు. జారవిడిచావంటే.. అయినా ఇదంతా నీకెందుకులే వెళ్ళి హాయిగా కూర్చో"

"రామూ వచ్చావురా.ఏమిటవీ జీడిపప్పులా! ఇలా ఇవ్వు - ఎండలో తిరిగి వచ్చినట్టున్నావు, కాఫీ కలిపి ఇవ్వనా..."

"అబ్బబ్బ నువ్వు ఊరికే కూర్చోమంటే వినవుగదా, నీకెందుకమ్మా ఇదంతా, వసంత చూసుకుంటుందిగా."

"పెద్దమ్మగారిచేత అమ్మగారూ అయ్యగారూ ఒక్కపని చెయ్యనివ్వరు. ఎంత

అదృష్టం, రామా కృష్ణా అంటూ కూర్చోవచ్చు" అంటున్నాడు నాగరాజు..

ఇదివరకు అత్తలూ కోడళ్ళూ సూటీపోటీ మాటలతో, చేష్టలతో హింసించుకొనే వారుట.

ఇప్పుడు?

నాగరికంగా మూగగా ఒకరిపొడ ఒకరు గిట్టకుండా మౌనయుద్ధం చేస్తున్నారు.

కోడలు స్త్రీ సంక్షేమ శాఖవారు నడిపే క్లబ్బులో మెంబరు. స్త్రీ స్వాతంత్ర్యం, అభ్యుదయం, సమాన హక్కులు, ఆర్థిక సమానత్వం అని రేడియోలో అక్కడా ఉపన్యాసాలు ఇస్తూఉంటుంది.

పిల్లలు అంటే భావిభారత పౌరులు. మన దేశపు పునాది రాళ్ళు అని గొంతు చించుకొని చెప్తూ ఉంటుంది.

వాళ్ళ దృష్టిలో స్త్రీలు అంటే నడివయసులో అందంగా ఉండి, సినిమాకు టికెట్లు దొరకలేదనో, మాచింగ్ జాకెట్టు ఎంత తిరిగినా కనపడలేదనో, పాలు పిల్లితాగి పోయిందనో బాధపడే పీడితులూ తాడితలూ.


పిల్లలు అంటే నీటుగా కాన్వెంటు డ్రస్సులో, ముద్దుముద్దుగా ముప్పైమూడు తప్పులతో ఇంగ్లీషు మాట్లాడేవారు భావి పౌరులు.

తల నెరిసినవాళ్ళూ, శరీరం ఒంగినవాళ్ళు స్త్రీలు కారు, వాళ్ళకు హక్కులూ అక్కర్లేదు.

"ఎందుకు? ఓ మూల కృష్ణారామా అనుకోక?" అని తేలిగ్గా అనేస్తారు.

రాళ్ళుమోస్తూ ఎంపిరి తలలూ, చిరిగిన బట్టలలో ఉండే పిల్లలు కాదు భావిభారత పౌరులు.

వెనక తప్ప ముందులేని ముసలితనంలో నాలుగు మాటలు చెప్పటం. ప్రకృతి సహజంగా నీ శక్తి తగ్గిందికాని నీవూ మాలో ఒకరివే, నీ అనుభవంతో మాలో బలం




కలిగించు...ఈ ఉద్దేశం ఎవరికీ ఎప్పుడూ రాదు.

***  **  ***

పదిహేను రోజులూ రంగులరాట్నంలో తిరుగుతోంది గౌతమి.

తన మాట అలా ఉండనీ..

ఎవరికీ ఏ విలువలూ కనిపించటంలేదు.

పై ఆఫీసర్లను ఎలాగైనా మంచిచేసుకొని పైకి పోవాలి అనుకునే కొడుకు ఎక్కడో వేల మైళ్ళ దూరంలో చాలని జీతంతో తమ్ముడు ఎలా బతుకుతున్నాడో ఆలోచించడు. వాడూ తనతో బాటే పుట్టినవాడని ఏనాడూ అనుకోడు.

తనకున్న హోదా నలుగురిలో ప్రదర్శించాలన్న తాపత్రయంతప్ప ఇంకేమీ అక్కర్లేని కోడలు.

తమ డ్రెస్సులూ, వస్తువులూ, పిచ్చికబుర్లూ, కష్టపడకుండా ఎలా మార్కులు కొట్టెయ్యాలా అని చూసే పిల్లలూ-

ఏ లక్ష్యమూ లేకుండా అలా ప్రవాహంలో కొట్టుకుపోయే పూచిక పుల్లలు.

'ఒరే! ఆ రోజుల్లో మేం ఏటికి ఎదురీదాంరా, హరిజన స్నేహితుడిని ఇంట్లోకి రానివ్వలేదని మా అన్నయ్య భోజనంమానేశాడు - పదిహేనేళ్ళ వయస్సులో అందరూ నిద్రపోయిన తరువాత లాంతరు పెట్టుకొని చదివి ఫస్టుక్లాసులో పాసయి మీ ఇద్దర్నీ చదివించాను. కులాలు, మతాలూ, ఈ తేడాలు పెళ్ళిళ్ళకూ, పంక్తి భోజనాలకూ ఉండేవేమోకాని మా మనసుల్లో ఎలాంటి భేదం ఎరగం. కోటమ్మ పురుటిమంచం దగ్గర కూర్చుంటేగాని మా కాన్పులు పూర్తయ్యేవి కావు. కోటమ్మ ఏ కులమో మాకు తెలీదే! ఆ వారి మామయ్య బాలింతను తాకి నాడి చూస్తేగాని పత్యం తినేవాళ్ళు కాదు. వంట చేసే సుబ్బమ్మత్త మా అందరికీ అత్తయ్యే - ఆవిడకు నడుంపట్టితే కాపడం పెట్టేదాన్ని. కులాలు మతాలు లేవని గంగవెర్రులెత్తుతున్నారుగాని అంతకంటే గొప్ప తేడా, కుళ్ళూ మీ మనసుల్లో నాటుకొనిపోయాయి.

మావి బూజుపట్టిన భావాలు! మీవి? సోమరితనం పెంచుకోవటానికి,పనివాళ్ళచేత పని చేయించుకోవటానికి 'మాకేం తేడాలేదు' అంటూ ఆ నాగరాజుచేత నీళ్ళు తెప్పించుకు తాగుతున్నారు. సరే బాగుంది.వాడు 'జ్వరంతో కొడుకు వస్తున్నాడయ్యా పది రూపాయిలు ఇమ్మం'టే నానా తిట్లూ తిట్టాడు మీ నాన్న- పై అధికార్లకు పందలకు వందలు పెట్టి మేపే మీ నాన్న.

ఎండలో రిక్షాతొక్కి చెమటలు కక్కే ఆ దౌర్భాగ్యుడితో గంటసేపు బేరం చేస్తారు.

ఒక్క రోజు సెలవిమ్మని అడిగితే లక్ష్మమ్మను బయటకు పొమ్మంది మీ అమ్మ.

ఇదిరా మీ సామ్యవాదం, మీరు వట్టి అవకాశవాదులురా, మీకేవిలువలూ లేవు.

ఇప్పటికీ నా మనసులో నలుగురినీ పిలిచి సమానంగా కూర్చోబెట్టి తలోముద్దా పెట్టగల శక్తి ఉందిరా.

శరీరంలో శక్తి ఉడిగిపోయింది. కాని ఈ దేశమే నేను. నేనే ఈ దేశం. ఎప్పటికి




3130 TEL

# సైనిక దళాల కొత్త ప్రధానాధికారి



భారత దేశం జాతీయంగా అంతర్జాతీయంగా రక్షణ పరమైన అనేక సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో శ్రీ విశ్వనాథ్ శర్మ భారత సైనిక దళాల పదహారవ ప్రధానాధికారిగానియమితులయ్యారు. ఈనియామకం గతంలోనే జరిగినప్పటికి సంప్రదాయిక పద్ధతులను అనుసరించి ఆయన మే 2వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

1930 జూన్ 4న జన్మించిన శ్రీ శర్మ పూర్తిగా సైనిక సంస్కృతిలో పెరిగారు. శ్రీ శర్మ సోదరుడు సోమనాథ్ శర్మ మరణానంతరం పరమ వీర చక్ర అవార్డు అందుకున్న తొలి భారతీయుడు.

మిలిటరీ ఎకాడమీ నుంచి శిక్షణ పొందే అనేక మందిలో ప్రతి మూడు సంవత్సరాల కొకసారి సైనిక దళాల ప్రధానాధికారి పదవి చేపట్టే అదృష్టం, అర్హత ఏ ఒక్కరికో దక్కుతుంది. ఆ అదృష్టాన్ని అర్హతను చేజిక్కించుకున్న విశిష్ట వ్యక్తి శ్రీ శర్మ.

దేశ రాజకీయాలలో సంచలనం సృష్టించిన పంజాబ్ సంక్షోభంలో ఆనాడు స్వర్ణాలయంపై సైనిక చర్య జరిపించిన శ్రీ అరుణ్ కుమార్ శ్రీధర్ వైద్య, ఈనాడు ఆపరేషన్ బ్లాక్ థండర్ నిర్వహించిన జనరల్ శ్రీ కె.సుందర్జీల దగ్గర సైనిక వ్యూహం గురించిన మెళకువలు నేర్చుకున్న సేనాని శ్రీ శర్మ.

శ్రీ శర్మ 1977లో అతి విశిష్ట సేవా మెడల్, 1986లో పరమ విశిష్ట సేవా మెడల్ భారత ప్రభుత్వం నుంచి అందుకున్నారు.

తెలుస్తుందిరా దౌర్భాగ్యుల్లారా! మీకీ సంగతి!

***        **        ***

"రామేశ్వర్"

పేపర్ చూసుకుంటున్న కొడుకు తలెత్తాడు.

"నాకు టిక్కెట్టు తెప్పించరా, సోమూ దగ్గరకు వెళ్తాను!"

"అప్పుడేనా? ఇంకా నాలుగు రోజులుంటావనుకున్నానే!"

అంతేగాని 'ఎక్కడికమ్మా వెళ్ళటం? పెద్దదానివయ్యావు ఇక్కడే పిల్లలతో ఉండు' అనడు.

"సోమూను వీలుచూసుకొని ఒకసారి వచ్చి వెళ్ళమను. ఎంతసేపూ ఆ స్నేహితులనీ అదనీ ఆ వచ్చిన నాలుగు డబ్బులూ తగలేసుకోవద్దను. ఇదిగో వసంతా ఇలారా, అమ్మ వెళతానంటోంది---"

"అప్పుడే తొందరేమొచ్చింది. ఇంకా ఎండలు తగ్గలేదుగా! మొన్ననేగా వచ్చారు! పది రోజులుండి..."

"లేదమ్మా సోమూ ఒక్కడే వండుకుతినాలి. ఏదో ఓపికున్నన్నాళ్ళూ చేసిపెడితే"

"అవును. అదీ నిజమేననుకోండి. తొందరగా గంతకుతగ్గ బొంతను చూసి ముడిపెట్టండి. లక్ష్మమ్మా, పెద్దమ్మగారి బట్టలు ఉతికి ఇస్త్రీ వెయ్యి."

సాయింకాలం పొరుగు ఇల్లాలుతో అంటోంది కోడలు. "మా అత్తగారు వెళ్ళిపోతానంటున్నారు. ఎంత చెప్పినా వినటంలేదు. మేం ఎంత బాగా చూసినా ఆవిడ ప్రాణం అంతా చిన్నకొడుకు మీదే. ఇక్కడేం తక్కువ చెప్పండి. లంకంత ఇల్లూ, పనివాళ్ళూ, నెత్తిమీద పెట్టుకునే కొడుకూ.."

"అవునమ్మా దేనికయినా పెట్టిపుట్టాలి!" అంటున్నది పొరుగావిడ.

'అవును. అదీ నిజమే! పెట్టిపుట్టాలి.'

***        **        ***

ప్రభా, పత్రికా, వీక్లీ..

లిమ్కా, గోల్డుస్పాట్,...

వేడిగా ఆవిరి విడుస్తూవచ్చింది రైలు. కిటికీదగ్గర కూర్చున్నది గౌతమి. టీ కప్పుల గలగలలు - పిల్లల ఏడుపులు- మామిడిపళ్ళ వాసనలు.

ప్లాట్‌ఫారం మీద రామూ, నాగరాజు.

"సోమూను అడిగానని చెప్పమ్మా.. వైరు ఇచ్చాలే. నాకు క్లబ్బులో మీటింగుంది. వెళ్ళగానే ఉత్తరం వ్రాయి-"

రైలు కదిలింది.

చీకట్లోంచి వెలుగులోకి - వెలుగులో నుండి చీకట్లోకి ... మళ్ళీ మళ్ళీ.. కానుగుచెట్ల నీడలు..తూలుతూ రాళ్ళు తన్నుకుంటూ వచ్చే సోమూ.

ఇటిక గోడలూ - అస్తవ్యస్తంగా సామానూ మసాలా బటానీ కూరా.. ఏముందీ? ఇక్కడ తంతే అక్కడ... అక్కడ తంతే ఇక్కడ?

సంజ వాలుతోంది. చీకటిపడేలోగా ఎన్ని రంగులు? ఎన్ని రంగులు?

చివరికి అన్నీ కలిసిన చీకటి ముద్ద.. వెలుగులోంచి చీకటికీ - చీకటిలో నుండి వెలుగులోకీ.

రైలు వెళుతూనే ఉంది. టక్ టకాటక్-- టకాటక్--ఏక్ లావలో.

ఏక్ - ఏక్ లావలో...

●